ప్ర్యాను వెడలిపోయెను. కృష్ణుడు సంతోషాతిరేకమున లేఖం జెరచిచూచెను. అందేముండెనో కళాహీనమైనముఖముతో, వుబికివచ్చు నుష్ణధార కోలకులందణచికొనుచు మరల నిట్లు చదువనారంభించెను.

కృష్ణా

పరాధీననైతిని. భార్యమాట మీరజాలని పరిభాశంకరుడు తల్లిమాట జవదాటలేని రాధ నారాధా కృష్ణనామమునకు విఘ్నమాపాదించిరి. క్షమింపుము, నన్ను మరచిపొమ్ము. యేమా తనీకొరకై పూజనల్పుచున్నదో? నన్నువలెనే ప్రేమింపుము. యీజన్మమున మరికలసికొనజాలము. ఇట్లు వక్రప్రేమగల రాధ

రాధా! ఇది నిక్కువమా? నన్నధోగతిపాలొనర్చితివా? యీజన్మమున కలసికొనజాలమా? అయ్యో... ఆ... యేమంటివి. నీవలె నింకొకతెను ప్రేమింపవలెనా? ఆహా! చివరకెంత నీచునిజేసితివి. నీప్రేమకు పాత్రుడనైన నేనింకొకతెను ప్రేమింపగలనా? రాధా! నీవేశరణ్యము. రాధా! ...రా...ధా!! హోరుననేడ్చుచు యెదుటనున్న మంచముపై కూలబడెను.

—•○•—

యెన్ని యౌషధముల ప్రయోగించినను, రాధలోనిమిడీయున్న వ్యాధిని నిర్మూలింపలేకపోయినవి. కన్ను మూసినను తెరచినను కృష్ణనామస్మరణము తప్ప వేరులేదు. యిపుడు పశ్చాత్తాపము పొందుచున్న శ్యామలతోపాటు పరిభాశంకరుడు, కంటికి మంటికి నేకధారగా నేడ్చుచుండిరి. సాయింత్రి మూరుగంటలవేళ గణగణమను మోతతో నశ్వశకట మొకటా బహిర్ద్వారముకడ నాగెను. అందుండి మూర్తీభవించిన మన్మథుడోయన నొప్పి నాగుమీసముచే నొప్పారు ఇరువదివత్సరముల, యువకుడు సరాసరిలోనకేగి, రాధశయ్యపై గూరుచుండి, ఆ బాలిక కోమలహృదయముపై శిరమిడి, అయ్యో! రాధా కాలచక్రమిట్లు వక్రముగ దిరిగెనా? యని భోరున నేడ్చియేడ్చి కనులు వేలవైచెను. రాధ కనులుదెరచిచూచెను. ఆమెహస్తముల ప్రయత్నముగా నాతనిచుట్టివైచినవి. ఆమె మాటాడలేని స్థితియందున్నది. కృ...ర్... షా .మరి చలనములేదు. యీదృశ్యమును చూడజాలక సూర్యుండపరాబ్ధింగ్రుంకెను.

# రైల్వేస్టేషన్

కొప్పాక వెంకటేశ్వరరావు.

మాకు ఆటవిడుపు శలవు లిచ్చారు. సహారా యెడారి లాగుండే బెజవాడలో యీయెండాకాల ముండుండలేక, మాయూరికి బయలుదేరినా నా పెట్టె బేడతో ఎండలో నాకు Send off యివ్వటానికి నాతో వచ్చాడు మా Ram (శ్రీరామపాదుకాపట్టాభిషేకము 'పాదుక' యని హరినట్లు మా రామావధాన్ల పేర్లా Ram గ తారుమారయింది.)

మాయింటి దగ్గరనున్న ఓచిన్న ముసాఫిరీ కాఫీహోటల్లో చక్కగ సాంబారుతో స్నానము చేసిన యిడ్లీద్వయమును, అరకప్పు light coffee ను ద్రావి, కిళ్లీ ఝాడించి గిజ్జన దొన్ని రెండు

508

కాళ్ళబండిమీద ఓ Couple of minutes లో స్టేషన్‌కు జేరాము. అప్పుడే జట్కాలమీద నుండిదిగుచున్న పురుషులో కొక్కడే నాయక్షి గోచరములైనవి. ఒక పొన్నకాయలాంటి శుద్ధశ్రోత్రియ సనాతన వైదిక మహాశయుఁడు గుక్కతిప్పకకుండా, తన తృతీయహస్తమును వెడలఁ బుచ్చుచు "పొగ బండెప్పుడు వచ్చును" అని సౌమ్యంగా మొరిగాడు, అప్పుడే వరాఁడనాలకు మాట్లాడుకొన్న జట్కాబండివానితో లడాయి వేసికొని చివరకు వానిచేతిలో నొక బేడా కాను బెట్టి వూడిపోతున్న బిళ్ళగోచీని తిరిగి పెట్టుకుంటూ, "పొగబండి యింకా half an hour ఉంది sir" అని అమాంబాపతుగ ఇంగ్లీషు తెలుఁగు వుప్పుకారం లాగ మిళితం జేసి ప్రయోగించా. సామానువల్ల ఆలస్యమగునేమో యను భయముచే నాతఁడు సర్కసులో యేనుఁగు లాగ అరమైల్ రేస్‌కు ఉద్యుక్తుఁడయ్యాడు.

మెట్లు యెక్కానో లేదో మాగారు చుట్టూను—తాటిబెల్లంచుట్టు గండుచీమలుమూగినట్లు లైసెన్సుకూలీలు, నాచేతిలోనున్న ఆరుమానికల (హార్మోనియం) పెట్టె చూడఁగనే. నేను వారిఁ దిరస్కరించి యీవల బడే టప్పటికల్లా పెద్ద మఁగళగిరి తిరణాలలోనుండి బయిటబడ్డట్లుయింది. అక్కడో గుంటడేనుఁగుండి నాదోవ కడ్డొచ్చి వస్త్రాపహరణం చేసిచ్చాడు. నేను తిరిగీ వాఁడికే యిచ్చేశా. మెట్టుదిగి అసలు స్టేషన్ గండిలోకి పడ్డాము జనంతో నిండిపోయింది. చర్ న యింతిమందిని దప్పించు కొని టిక్కెట్ రూముకు జేరుకున్నా అప్పుడే టిక్కెట్లిచ్చుట బిగిన్ చేశారు. ఓ కమ్మపల్లెటూరా సామి "ఓపికట్టివ్వఁడని" వందుప్రేపి స్టేషన్ మాస్టరు చేతిలోఁ బెట్టాడు. వాఁడిని పల్లెటూరు గబ్బిలాయి గ గ్రహించి over work తో తల దిమ్మెక్కి giddy గా యున్నట్లు విరోచనాల జోడుతీసి తుడిచి పెట్టుకుంటూ అమాంతంగ "ఆగు చిల్లరలేదు" అని గగ్గయ్య లాగు గర్జించాడు. వాండు డంగై ట్రెయిన్ స్టార్టవుతుందనే భయములో "అణాకానేగా తీసుకోండి టిక్కెట్టివ్వండి" అని చెప్పాడు. మాష్టరు మొఖం మానెడు లావయింది. కాని యితఁడిక్కడ నుండఁగనే ఒక నవీన మానినీమణి కులుక్కుంటూ కర్ చీఫ్ తో దుడుచుకుంటూ తెచ్చి పెట్టుకున్న దొంగదగ్గులతో నకిలింపులతో "టికెట్ సర్" అని యనడంతోటే చకితుఁడై దమ్మిడీలతోసహా యిచ్చాడు—అప్పుడే క్రొత్తగ చిల్లర ఊడిపడినట్లు. ఈబుడ్డరంకులన్ని యెవఁడుపడతాడని ఓ పెళ్ళికిపోతున్న వైదికుఁడు దర్భపుల్లలను చంకఁబెట్టి రొంటిన దాచినసంభావన కానులన్నిటినిఁదీసి టిక్కెట్టు కొనుక్కున్నాడు. నేనోటి దీసుకొని మా Ram కో ప్లాట్ ఫారమ్ టిక్కెట్టును మిషను లోంచి లాగి గేటు దగ్గర కొచ్చామయ్యా. ఇంతలో ఓ సీజన్ టికెట్ పట్టుకున్న బ్రాహ్మణుడు సూక్ష్మరంధ్ర నిబిడంబయిన మచ్చములాగ శ్లేష్మంలోఁబడ్డ యీగలాగ గిజగిజ తన్నుకుంటున్నాడు. పాపము ఆటిక్కెట్టు తనదయినా కేవలము కలెక్టర్‌నే యనుకుంటున్న Ticket Collector వానిని మెడాప్రిన్ డబాయింపు డబాయించి సంతకము పెట్టమనే టప్పటికల్లా గుటక వేస్తూ ఖంగారు పడుతూ నిల్చున్నాడు—చీఫ్ సూపరింటెండెంటు చేత Copy పట్టుబడ్డ S. S. L. C. Student లాగు. ఆయనPlight చూస్తే టిక్కెట్ కలెక్టరుతో Fight చేయ బుద్ధేసింది

నాకు. కుండ బొజ్జ-ఒకపాటి గుజ్జురూపు-విభూతి పెండికట్లు- గండబేరండంచుల ఉత్తరీయము. 2 కాటాబ స్తాలు యేక్ దమ్ న మోయగల వాడు. పప్పుగరిటల్లాంటి చేతులు. వీలయితే యిటువంటి డబ్బాగాళ్ళ నెంతమంది నయినా యమపురికి టిక్కెట్ యిప్పించగలవాడే. గేదె పలుపులాగు క్రొవ్విన ఉపవీత సూత్రము. సన్నగ బిలియర్డు బాల్ లాగున నున్నాడు. కాని డబాయింపుకు జాలినదిలేదు. అతఁడి గుండె యిదివరకే మోకాలు దాకా జారిపోయింది. నిర్విఘ్నుఁడై పోయూడుపంచాక్షరీ జపం చేస్తూ. కాని Upper story to let యేంగాదు. సంతకము మట్టుకు A i. గా బెట్టి టిక్కెట్ కలెక్టరు మొఖం Lengthwise గాను Breadh wise గాను Modify చేశాడు. Examination hall ను వదిలేసిన సుంకులుఫయినల్ స్టూడెంటు లాగు బ్రతికి బయిట బడ్డాడాయన. ఇంతలో నొక Evening hat బెట్టుకొని ఒకచెయ్యి వదిలేసి తొడుక్కున్న నేవీ బ్లూకోట్ తో టక్ టక్ మని నడచిపోతున్న అపర Macdonald లాగ ఓ Old big European—"I care a brass pin for the ticket collector"అనేచూపువాడిమీద పారేసి నడచేడు. వాఁడినెవరు అడిగేవారేలేరు మేముగేట్ దాటి ప్లాట్ ఫారమ్ మీదబడ్డాము. Express వచ్చిందప్పుడే. మా Ram అప్పడే Masco సిగరెట్ తీసి యేమిట్లో ట్రియిన్ మొక్కేవాఁడి లాగు 2 nd class compartment దగ్గర wait చేస్తున్నాడు. మధిర వెళ్లాలని మాయేలూరు బండిలో యెక్కుతూన్న ఓ Simpleton ను అపుచేస్తూ Inter class పెట్టెలోనెక్కా. పూర్వపుసినిమాలలోనుండే Interpreter లాగ బెకబెక లాడుచున్న ఓవ్యక్తి దగ్గర సెరజాణ పత్రికను దీసుకొని చదవాలని కూర్చున్నా. నా Silly crony 'ఓకృష్ణయ్యా' అని యెవరినో బిలుస్తున్నట్లు చప్పట్లుకొట్టుతు నాదగ్గరకు వస్తూండేటప్పటికల్లా నడ్డి విరగ వాఁడికి ద్రౌపదిలో నకులుఁడు వేసిన విగ్రహముకనబడ్డది. మేము వాఁడి వంక పల్లకీలో పెళ్ళికూతురప్పుడప్పుడు తలెత్తి మొగుఁడువంక జూచినట్లు వాఁడిని. చూచేటప్పటికల్లా వాఁడు మరింత జోకుచేస్తూ మాయనుమానరహితముకోరకై తనకేమిపాటులేనందున "నీభక్తికిదెలియతరమె" అని కూనరాగం తీస్తున్నాడు. ఇంతలో మా సైట్స్ యింకో వైపుకు తిరిగాయి. పాపమొక నూతనముగ శోభనమైనపిల్ల. తల్లి కళ్ళనీరు కార్చడం. రావటం పోవటం. 'ఇరుగుపొరుగు వాళ్లింటికి వెళ్ళద్దమ్మా' అనినీతులు చెప్పడం అంతజూచి Ram తో నేను "The maternal love is unbounded' అనిచెప్పబోతూ యెదుటగుండానే ఓసాతుల Group మందగమనముతో చకితహారిణముల లాగనడిచిపోయారు. మా Ram వారి మీదనో Singapore sight పారేశాడు.

Train నూఱుశతఘ్నుల ధ్వనితో కూతేసింది. అప్పుడే మాశికపు అల్లప్పచప్పడి లాగులప్పెడు చీది మరోచిటికెడు Snuff నుభాగీరథీ ముఖద్వారములలాగుండే Nostrils లో చిచ్చుబుడ్డిలో మందుకూరినట్లు కూరేసి ముక్కుతుడుచుకుంటు జండా చూపించాడు గార్డు. నాఫ్రెండ్ దూరంనుంచే "drop letter soon", అనిఅక్కడో marriage party దిగితే చూచుటకు వెళ్ళాడు. అప్పుడొక వాలుచెవులవెధవ నాకు 'విహాహితాంగనా ప్రసంగము' అనుపుస్తక మిచ్చాడు. నేను దీసికొని డబ్బివ్వకుండానే అవతల సైడ్కు వెళ్ళే Train ప్లాట్ ఫారం దాటింది. వాఁడిని మీరుకూడా యిలా చేయకండేమి. రైలులో జరిగినది మరొకసారిమనవి చేస్తా. ఇప్పటికి శలవా!